# పచ్చదనం పెంపు సామాజిక బాధ్యత

- తాండూరు, పరిగి నియోజకవర్గాల్లో ఘనంగా హరితోత్సవం
- పాల్గొన్న ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపు



పరిగి: హరితోత్సవంలో భాగంగా మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



పెద్దేముల్ : నాగులపల్లి రిజర్వ్ ఫారెస్టులో మొక్కలు నాటుతున్న తాండూరు ఎమ్మెల్యే పంజుగుల రోహిత్ రెడ్డి



తాండూరు: మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న

పరిగి, జూన్ 19: సీఎం కేసీఆర్ మానసపుత్రిక హరితహారం కార్యక్రమం అమలుతో రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం రూ.10,500కోట్లు ఖర్చు చేసి హరితహారం ద్వారా 238కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం పరిగి మండలం మిట్టకోడూర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో హరితోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటడం ద్వారా రాష్ట్రంలో 7.7శాతం పచ్చదనం పెరిగిందని తెలిపారు. తద్వారా సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని, ఎండాకాలంలో సైతం చెరువులు నీటితో కళకళలాడడం, బోర్లలో నీటి లభ్యత పెరిగిందన్నారు. తద్వారా పంటల సాగు విస్తీర్ణం సైతం పెరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. ఎంపీపీ కరణం అరవిందరావు మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం పెరిగిందన్నారు. మొక్కల పెంపకం తమ బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్, అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ హయ్, ఎంపీడీవో శేషగిరిశర్మ, ఎంపీవో దయానంద్, బీఆర్ఎస్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బీట్ ఆఫీసర్ మల్లప్ప, నాయకులు జగదీశ్వర్, వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు

### నాగులపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో...

పెద్దేముల్, జూన్ 19 : తెలంగాణను హరితమయం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని తాండూరు ఎమ్మెల్యే పంజుగుల రోహిత్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని నాగులపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో తెలంగాణ హరితోత్సవంలో భాగంగా తాండూరు రేంజ్ అటవీశాఖ అధికారుల సమక్షంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్న తరువాత నర్సరీలు, పల్లెప్రకృతివనం, అర్బన్ పార్కులు, ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతున్నామన్నారు. తాండూరు ప్రాంతాన్ని కాలుష్యరహితంగా చేసినట్లు తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. అనంతరం విద్యార్థులు, అధికారులతో, నాయకులతో, జర్నలిస్టులతో, అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్ట భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ సురేఖ, ఎంపీపీ అనురాధ, డీఎస్పీ శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షుడు వెంకటేష్ చారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు టి.రమేశ్, నరేశ్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తాండూరు రూరల్,టౌన్ సీఐలు రాంబాబు, రాజేందర్ రెడ్డి, ఎఫ్ఆర్వో శ్యాంసుందర్ రావు, డీఎఫ్ఆర్‌వో నాగజ్యోతి, ఎఫ్ఎస్‌వోలు మమత,అన్వర్ హుస్సేన్,వెంకటలక్ష్మి,హెచ్ఎం వజీర్,ఎమ్మార్వో విద్యాసాగర్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మప్ప, నాయకులు పాల్గొన్నారు.



పరిగి: మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

### మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యత

పరిగి, జూన్ 19 : మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పేర్కొన్నారు. సోమవారం హరితోత్సవంలో భాగంగా పరిగి పట్టణంలోని క్లస్టర్ హెల్త్ సెంటర్‌లో మున్సిపల్ చైర్మన్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం హరితహారం కార్యక్రమం అమలు చేయడంతో ప్రతి పట్టణంలోని పార్కులు పచ్చందాలతో కనువిందు చేస్తున్నాయన్నారు. నాటిన ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరిగిలోని హౌసింగ్ బోర్డు టి పార్క్, శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, మాజీ ఎంపీపీ కల్లు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ వెంకటేష్, నాయకులు మీర్ తాహెర్‌అలీ పాల్గొన్నారు.

### పుట్టిన రోజున మొక్కలు నాటాలి

తాండూరు, జూన్ 19: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తాండూరు నియోజకవర్గంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రజలు, యువతీయువకులు కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ట్రీ గార్డు ఏర్పాటు చేసి మొక్కల పెంపుదల బాధ్యతను తీసుకున్నారు. తాండూరులో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కలను బాధ్యతతో పెంచాలని సూచించారు. ప్రతి ఒక్కరు పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపడితే హరిత తెలంగాణ అవుతుందని తెలిపారు.



కులకచర్ల :ముజాహిద్‌పూర్‌లో డీపీవో తరుణ్‌కుమార్



దోమ: ఊటాపల్లి రిజర్వు ఫారెస్టులో ..



యాలాల: కమాల్‌పూర్ గ్రామంలో..



తాండూరు రూరల్: జినుగుర్తి మైనార్టీ గురుకుల పాఠశాలలో

## కాంగ్రెస్‌ను వీడీ బీఆర్ఎస్‌లోకి..



బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పంజుగుల విఠల్ రెడ్డి

పెద్దేముల్, జూన్ 19 : తాండూరు ఎమ్మెల్యే పంజుగుల రోహిత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసే చాలా మంది ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పంజుగుల విఠల్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రానికి చెందిన పెద్దేముల్ గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఆయనకు పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆయనతోపాటు మండల కేంద్రానికి చెందిన అనంత కోటి, వెంక ట్ రామ్‌రెడ్డి, అనంత్‌రావుపంతులు,జక్కుల రాము,బ్యాగరి వెంకట య్య, చాకలి విఠల్‌లు బీఆర్ఎస్‌లో చేరారు..కార్యక్రమంలో పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి, పరియాద రవికాంత్, అశోక్ పాల్గొన్నారు.

## మన ఊరు-మనబడి కార్యక్రమం పరిశీలన



చౌడాపూర్ పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీపీవో తరుణ్‌కుమార్

కులకచర్ల, జూన్ 19 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్, చౌడాపూర్ మండల కేంద్రంలో జరుగుతున్న మన ఊరు-మన బడి కార్య క్రమాన్ని డీపీవో తరుణ్‌కుమార్ పరిశీలించారు. ప్రభుత్వం మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని, ప్రతిపాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా గ్రామ సర్పం చులకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌళిక సదు పాయాలను కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా చౌడాపూర్ మండల కేంద్రంలో ఉన్న పాఠశాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి, ఎంపీవో కరీమ్, ఉప సర్పంచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్‌పాస్‌లకు ఎమ్మెల్యే చేయూత

### - హర్షం వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకం చేసిన విద్యార్థులు



తాండూరు, జూన్ 19: తాండూరు నియోజకవర్గం లో విద్యార్థుల బస్ పాస్‌లకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి రూ.5 లక్షలను తాండూరు ఆర్టీసీ డిపోకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహి త్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులు తాండూరులో ఉన్న పాఠశాలలకు చదువుకు నేందుకు రాకపోకలు చేస్తుండడంతో తమవంతు సహాయంగా విద్యార్థుల బస్‌పాస్‌ల కోసం ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందని ద్రాక్షగా కాకూడదనే తపనతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి కార్పొరేట్‌కు దీటుగా విద్యను అందిస్తున్నదని తెలిపారు. ఉచిత బస్‌పాస్‌లు ఉన్న ప్పటికి ప్రతి విద్యార్థి రూ.50 చెల్లించాలనే నిబంధనలు ఉండడంతో ఇవికూడ విద్యార్థులకు ఇబ్బంది కాకూడదని వాటిని ఆర్టీసీకీ ఇచ్చినట్లు తెలిపారు. తాండూరు ఆర్టీసీ డీపోమేనేజర్ సమతారెడ్డి మాట్లాడుతూ తాండూరు డిపో పరిధిలో పదివేల బస్‌పాస్‌లకు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి రూ.5లక్షలు ఇవ్వడం అభినందనీ యమన్నారు. ఈ సదవకాశాన్ని తాండూరు నియోజకవర్గంలోని బాలబాలికలు సద్వినియోగం చేసు కోవాలని పేర్కొన్నారు. ఆర్టీసీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరో వైపు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.